స్కెచ్

# ఊహాగేహిని

"మంజుశ్రీ"

రామనాథం రైల్లో పోతున్నాడు. ఇంటర్ క్లాసు పెదనాన్న ఎప్పుడెక్కాడో అప్పుడే బెడ్డింగు పరచుకొని నిద్రకు పడ్డాడు. రామనాథం నిద్రపడుతుందేమోనని చూశాడు. ఆ సూచనలేం అవపడక పోయేటప్పటికి లేచి కూచుని బయటకు చూడటం మొదలెట్టాడు. నల్లటి చీకటి. పెట్టె లోని లైటు వెలుతురు నేలమీదపడి పరిగెత్తుతున్నది. రైలు పోయే ధ్వనితప్ప వేరే ధ్వనే వినపడటంలేదు. రామనాథానికేమీ తోచటం లేదు. ఆకాశంవైపు చూశాడు. నిశాదేవి కొప్పులో పెట్టుకున్న మల్లెపూలలాగా అగుపడుతున్నాయి నక్షత్రాలు. విదియనాటి చంద్రుడు రైలువెంబడే పరిగెత్తుకొస్తున్నాడు. రైలు పొగ లోంచి చిన్నిచిన్ని రవ్వలు మీదొచ్చి పడుతున్నాయి. పత్రికలు చూదామని బెడ్డింగులోంచి తీశాడు. ఏం చదవ బుద్ధిపుట్టలేదు. తలకూడా యివతల రాకుండా, ముక్కుకూడా బైట పెట్టకుండా, ముసుగుతన్ని నిద్రపోతున్నాడు పెదనాన్న. ఇంకిద్దరు ముగ్గురు ప్రయాణీకులున్నారు కాని వాళ్ళుకూడా నిద్రపోతున్నారు. రాత్రి పన్నెండైవుంటుంది. ప్రొద్దున్నే ఏ తొమ్మిదో, తొమ్మిదిన్నరకోగాని ఆవూరు చేరదు. వెధవది వో ఆరుగంటలు పడుండాలి యిలానే. తెల్లవారితే మళ్ళీ ఏవో పత్రికలూ అవీ కొనుక్కోవచ్చు. 'ఏదోవొక ఆలోచనలో పడిపోతేసరి' అనుకున్నాడు రామనాథం పెదనాన్న తాను 'వూ' అంటే 'వూ' అంటాడా అని అనుమానం వచ్చింది. పాపం ఆ అమ్మాయికి తండ్రిలేడట. తనకూ లేడుగా. పెదనాన్నే తనకూ నాన్న ఆయన ఎట్లా చెపితే అట్లా వినాలి. కాదంటే లోకం హర్షించదు. "చిన్న తనంనుంచీ పెంచి పెద్దజేసి బుద్ధులు నేర్పినందుకు యిదా ప్రతిఫలం" అని వాపోతాడు పెదనాన్న. తనకు యిష్టం కలక్క పెదనాన్న యిష్టపడితే చచ్చేపనే. తాను కాదని చెప్పలేదు. చెప్పటం కష్టం ఆయన ఏమైనా అనుకుంటాడు. అయినా పెదనాన్న తన యిష్టా యిష్టాలకు విలువ యివ్వకుండా ఎందుకుంటాడు. తననడుగుతాడు తాను తన యిష్టం చెపుతాడు లేకపోతే యిదే కొత్తచొక్కా కుట్టించుకోవటమా ఇష్టమై యివాళ తొడుక్కొని యిష్టం లేకపోతే రేపు విడి పారెయ్యటానికి? వందయేండ్ల జీవితం. వెయ్యేం పంట లక్ష సంవత్సరాల ఫలం ఈజీవితానికి యి యింతే అందుకని చాలాజాగ్రత్తగా ఎంచుకోవాలి ఆ అమ్మాయి ఎలా వుంటుందో అందంగావుండా తనకు. తనింటుకొస్తుంది తన జీవితంలో మల్లెపూల చల్లుతుంది. తన గృహిణి ఆమె గృహదేవత. త ఆమెకు సేవకుడు. పెదనాన్నా తానూ ముంద పోయి కూచుంటారు. తరువాత ఆ అమ్మాయి తీసుకొస్తారు. సిగ్గునిగ్గులు కురిపిస్తూ రాజహం లాగా నడచివస్తుండగా కనురెప్పలు కొద్దికొద్ది ఎత్తి తనను వీక్షిస్తుంది. మళ్ళీ యింతలోకే సిగ్గుప పోతుంది కాబోలు. గుమ్మడి పూవులో మం బొట్టులాగా, నందివర్ధనంలో పచ్చ పుప్పొడిల ముడుచుకొని కూర్చుంటుంది ఆ అమ్మాయి. త నొక పాటపాడించమంటాడు. పెదవులమీద చి నవ్వులతో, హృదయంలో ఏవో తీయని అ భూతులు కదలి గళాన్ని కట్టేస్తాయి. తెమల కొని తెమల్చుకొని తియ్యగా వోపాట పా తుంది. తనకు నచ్చుతుంది. తన దేవతనుకుంటాడ తన జీవితంలో మాధురులు ప్రవహింప చేస్తుంద కుంటాడు. ఇష్టమేనా అని ఎవరేనా అడుగు రేమో. అప్పుడా అమ్మాయి ఉత్సుకతతోటి త మొహంలోకి చూస్తుంది. తానెట్లా చెబుతాడ కొద్దిగా తనకు మాత్రం సిగ్గుగా వుండదూ! అమ్మాయి వైపుచూస్తూ చిరునవ్వు నవ్వుతే సరే తన యిష్టా యిష్టాలు అప్పుడే తెలిసిపోతా అందరికీ. పెదనాన్నకూడా తన యిష్టమే ఇష్ట ఆయన ఎక్కడా అభ్యంతరం చెప్పడు. ఏమో

పిల్ల తనకు బాగా నచ్చి తాను కలలకు రూపాలు కల్పించుకుంటుండే సమయాన, పెదనాన్న ఏవంశ మర్యాదల దగ్గరో, కట్నాలూ కానుకల దగ్గరో, సొమ్ము ఎంత పెట్టాలనే విషయం దగ్గరనో ఒప్పుకోక పోతే తనకు చాలా బాధకలుగుతుంది! పెదనాన్న కట్నమేమన్నా అడగవచ్చు. చెల్లెలు పెళ్ళికి రెండువేల రూపాయల కట్నమిచ్చాడుగా. ఆయన ఏ రెండువేలో మూడువేలో అడుగుతాడేమో. పాపం తండ్రిలేదట ఆ అమ్మాయికి. అంత అడిగితే ఎట్లా యిస్తారు. పాపం తల్లి ఎలా ఇయ్యగలుగుతుంది. తాను ఏమన్నా అడ్డుచెపితే పెదనాన్న ఏమనుకుంటాడో. మొన్న ఓ సాయంత్రం భోజనం చేస్తుండగా నవ్వుతూ తాను తనకు కట్నం అవసరంలేదన్నాడు. పెదనాన్న నవ్వాడు. ఇంతకూ ఆమ్మాయి ఎలా వుంటుందో పెళ్ళిసంబంధంచూసి రావటానికి వెళుతున్నాడు తాను. తనకాబోయే గేహినిని చూసుకోవటానికి వెళుతున్నాడు. తన జీవిత భాగస్వామినిని చూసుకోవటానికి వెళుతున్నాడు తాను. ఊహలో ఆ అమ్మాయిని ఎలాగో తలుచుకుంటున్నాడు. తీరా అక్కడికి పోయేసరికి ఆ అమ్మాయి తనకు నచ్చి, ఆ అమ్మాయికి తాను నచ్చకపోతే పోనీలే. అయినా తనకు మాత్రమేం. తాను అందంగానే వుంటాడు. అ అమ్మాయి తనను చూడగానే వొప్పేసుకుంటుంది. తరువాత పెద్దవాళ్ళు, వాళ్ళూ వాళ్ళూ మాట్లాడుకుంటారు. హాయిగా పెండ్లి జరిగిపోతుంది. తనింటికి నడచి బంగారపు బొమ్మలాగా, అనంతకోటి సౌందర్య దివ్య ప్రభలు వులిగిస్తూ దేవతలా నడచివస్తుంది. తనకు ప్రాణం ఆమె. ఆమె అరుంధతీదేవిలా వుండాలి. తానో ధర్మారావు. ఆమె చారుగుప్త గాను మహిమబిందు, తాను సువర్ణశ్రీ. ఆమె అన్నాంకా రాజకుమారి, మరి తానో గన్నారెడ్డి మహారుడిలాంటి వాడు. ఆమె ఏకవీరాదేవి తాను ట్టాన్. ఆమె రుద్రమ్మలాంటిది. తాను చాళుక్య రభద్రుడులాంటి వాడు. ఆమె తన యింటికి స్తుంది. తన యిల్లు పావనమై పోతుంది. కోటి సూర్యప్రభలు గ్రుమ్మరిస్తుంది. గృహిణి అంటే సామాన్యులారా నన్నయగారు కూడా చెప్పారు: "ధర్మార్థసాధన కుపకరణంబు, గృహనీతి విద్యకు గృహము విమల, చారిత్ర శిక్ష కాచార్యకంబ న్వయ స్థితికి మూలం బుసద్గతికినూత, గౌరవంబున కేక కారణం బున్నత స్థిరగుణమణుల కాకరము, హృదయ సంతోషమునకు సంజనకంబు, భార్యయను చూవె భర్తకు నొండ్లుగావు ప్రియము" అని శకుంతలా మహాదేవి దుష్యంతుడికి చెప్పింది. గృహిణి అంటే అలాంటిది. ఆఅమ్మాయి ఎక్కువ కోపం లేనిదై యుండాలి. తనకు వూరికూరికనే కోపం ఎప్పుడూ చిట్టుబుట్టులాడుతుంటే ఎట్లా తనకు కోపం వచ్చినా చల్లగా చిరునవ్వుతో పూలు రాలుతున్నట్లు మాట్లాడాలి. అంటువంటప్పుడు తనకోపం దెబ్బకు విరిగిపోతుంది. కోపమంతా పోయి దగ్గరకు లాక్కొని గుండెలమీద వుంచుకొని "అయేకాంతే ముగ్ధే కుటిలనయనే చంద్రవదనే, ప్రసీదేతిక్రోశన్ని మిషమివనేష్యామి దివసాన్" అని పూర్వము ఎవరో కవి అన్నట్లుగా అనుకుంటాడు తాను. అటువంటిదై యుండాలి తన గేహిని. అప్పుడే జీవితంలో సుఖం. అప్పుడే జీవితంలో ఆనందం. ఆ అమ్మాయిని గురించి దానిలా తలచుకుంటున్నాడే, చూడటానికి వచ్చే తనను గురించి ఆ అమ్మాయి ఏమనుకుంటున్నదో తరువాత అడగాలి. "నేను చూడటానికి వచ్చిన రోజున నువ్వేమనుకొన్నా"వని. తానూ చెపుతాడు తాను ఏమనుకొన్నది. తననుగూర్చి యింత ఆలోచించానని చెబితే తన దేవత నవ్వుతుంది.

పెట్టెలోని లైటుచుట్టూ రెక్కపురుగులు వలయాకారంగా తిరుగుతున్నాయి. రామనాథం బుర్రలో కూడా అట్లానే ఆలోచనలు సుళ్ళుసుళ్ళుగా తిరుగుతున్నాయి. రామనాథం రైల్లో పోతున్నాడు...వాళ్ళ పెదనాన్న నిద్రబోతున్నాడు. కాబోయే గృహిణిని తలచుకుంటూ రామనాథం రైల్లో పోతున్నాడు, కాబోయే గృహిణిని చూడటానికి.

---

"రెండణాలుంటే ఇలా పారెయ్. బస్సులో ఇంటికి పోతాను."

"చిల్లర లేదే! జేబులో అయిదురూపాయల నోటుంది."

"అదే చాలు! టాక్సీలో పోతాను."